

# ఏయూ లుక్స్

తెలుగు మాస పత్రిక

ఆంధ్ర విశ్వవిద్యాలయం, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్

ANDHRA UNIVERSITY
Accredited by NAAC With 'A' Grade
ISO 9001:2015 Certified

aulooks@andhrauniversity.edu.in
aulooks.vizag@gmail.com

ఫోన్: 0891-2844000

July 2021

Chief Patron : Prof. P.V.G.D. Prasad Reddy | Chief Editor Prof. K.Samatha | Publisher : Prof. V.Krishna Mohan

సంపుటి : 3 | సంచిక : 25 | పేజీలు : 4


## వర్సిటీలో విదేశీ విద్యార్థుల సంఖ్యను పెంచాలి



**ఏయూన్యూస్, జూలై :** ఆంధ్రవిశ్వ విద్యాలయంలో విదేశీ విద్యార్థుల సంఖ్యను పెంపొందించాలని ఉన్నత విద్య ప్రిన్సిపల్ సెక్రటరీ సతీష్ చంద్ర సూచించారు. మంగళ వారం నిర్వహించిన ఏయూ పాలక మండలి సమావేశంలో ఆయన వర్చువల్ విధానంలో పాల్గొన్నారు. ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన రెడ్డి ఆకాంక్షలకు అనుగుణంగా దేశంలోని అత్యుత్తమ 10 విశ్వవిద్యాలయాలలో ఒకటిగా ఏయూ నిలపాలని సూచించారు. విదేశీ విద్యార్థులను అనుసంధానం చేయడం వేగవంతం చేయాలని, మరింత ఎక్కువ మంది విదేశీ విద్యార్థులకు స్థానం కల్పించాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పాలక మండలి సభ్యులు ఏయూ బడ్జెట్, ప్రగతిపై చర్చించారు. వర్సిటీ అభివృద్ధికి విలువైన సూచనలు అందించారు. పాలక మండలి సమావేశంలో వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి, రెక్టార్ ఆచార్య కె.సమత, రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్, పాలక మండలి సభ్యులు ఉన్నత విద్య మండలి చైర్మన్ ఆచార్య కె. హేమచంద్రా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఇ-ఆఫీస్ తో పారదర్శకత

**ఏయూన్యూస్, జులై:** ఇ- ఆఫ్రా పారద ర్శకంగా, వేగవంతమైన సేవలు సాధ్యపడతాయని ఆంధ్ర విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య పి.వి.జి.డి. ప్రసాద రెడ్డి అన్నారు. గురువారం ఏయూ అకడమిక్ సెనేట్ మంది రంలో వర్సిటీలో బోధనేతర ఉద్యోగులు, అధికారులను ఉద్దే శించి ఆయన ఇ ఆఫీస్పై మాట్లాడారు. ఉద్యోగుల్లో జవాబు దారీతనం, బాధ్యత పెరుగుతాయన్నారు. విశ్వవిద్యాలయ అభివృద్ధికి చోదకశక్తిగా బోధనేతర సిబ్బంది నిలవాల్సిన అవ సరం ఉందన్నారు. వర్సిటీ లక్ష్యానికి అనుగుణంగా ఉద్యో గులు పనిచేయాలని, నిబద్ధత, కష్టించే తత్వం అలవరుచుకో వాలని రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్ సూచించారు. ఇ ఆఫీస్ పనితీరును కంప్యూటర్ సెంటర్ సంచాలకులు ఆచార్య కె.రమాసుధ వివరించారు. కార్యక్రమంలో ఫైనాన్స్ అధికారి డి.వనజారాణి తదితరులు ప్రసంగించారు.




## పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా

# యువతను తీర్చిదిద్దాలి



**ఏయూన్యూస్, జులై :** ఆంధ్ర విశ్వ విద్యాలయం ఇంజినీరింగ్ విద్యార్థులను పరిశ్ర మల్లో పనిచేసే దిశగా తీర్చిదిద్దాలని హెచ్పీసీఎల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వి.రతన్ రాజ్ సూచించారు. ఏయూ కెమికల్ ఇంజినీరింగ్ విభాగంలో హెచ్పీ సీఎల్ విశాఖ రిఫైనరీ అందించిన 15.79 లక్షలతో ఏర్పాటు చేసిన ప్రాసెస్ మోడలింగ్ అండ్ సిమ్యు లేషన్ లాబరేటరీని శనివారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. ప్రపంచ వ్యాప్తంగా అన్ని పరిశ్రమల్లో ఉపయోగించే సాఫ్ట్వేర్తో విద్యార్థులకు ప్రత్యక్ష తర్ఫీదును అందించే అవకాశం నేడు ఏర్పడింద న్నారు. పరిశ్రమల్లో డిజైన్, ఆపరేషన్ విభాగాల్లో నైపుణ్యం సాధించే దిశగా విద్యార్థులకు ఉపయుక్తం గా ఈ ప్రయోగశాల నిలుస్తుందన్నారు. ఏయూ వీసీ ఆచార్య పి.వి.జె.డి.ప్రసాదరెడ్డి మాట్లాడుతూ పరిశ్రమల భాగస్వామ్యంతో విశ్వవిద్యాలయాలు పనిచేస్తున్నాయన్నారు. ఏయూలో హెచ్పీసీఎల్ చెయిర్ ప్రొఫెసర్ను ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య కె. సమత, రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్, కెమికల్ ఇంజినీరింగ్ విభాగాధిపతి ఆచార్య పి.కింగ్, పూర్వ విభాగా ధిపతి ఆచార్య ఎస్.వి.నాయుడు, హెచ్పీసీఎల్ హెచ్ విభాగం జీఎం కె.నగేష్ పాల్గొన్నారు.



## సమగ్ర సమాచారంతో

# నాక్‌కు సన్నద్ధం కావాలి




**ఏయూన్యూస్, జూలై:** ఏయూకి నేషనల్ అసెస్మెంట్ అండ్ అక్రిడియేషన్ కౌన్సిల్ (నాక్) గుర్తింపునకు దరఖాస్తు చేసే సమయంలో కచ్చితమైన, సమగ్ర వివరాలను అందించాల్సి ఉంటుందని ఉన్నత విద్యా మండలి ఉపాధ్యక్షుడు ఆచార్య కె.రామ మోహనరావు అన్నారు. శుక్రవారం ఏయూ అకడమిక్ సెనేట్ మందిరంలో ఆయన విశ్వవిద్యాలయస్థాయి నాక్ స్టీరింగ్ కమిటీ సభ్యులతో సమావేశమయ్యారు. ప్రస్తుతం నాక్కు దరఖాస్తు చేసే విధానంలో మార్పులు వచ్చాయన్నారు. అప్లోడ్ చేసే ప్రతి వివరానికీ అనుబంధంగా కచ్చితమైన డాక్యు మెంట్లను పొందుపరచడం అవసరమన్నారు. గత ఐదు సంవత్సరాలకు సంబంధించిన అంశాలు, వివరాలు సమగ్రంగా సేకరించాలన్నారు. ఇ కంటెంట్ డెవలప్మెంట్, ఆన్లైన్ సదస్సుల నిర్వహణ, సర్టిఫికేషన్ తది తర వివరాలు ఆచార్యుల నుంచి పొందాలన్నారు. విశ్వవిద్యాలయ భవిత, ప్రగతి, పనితీరు నాక్ కమిటీ సభ్యు లపై ఆధారపడి ఉంటుందనే విషయం గుర్తించాలన్నారు. ఇందుకోసం ముమ్మర కసరత్తు, సన్నద్ధత అవసర మన్నారు. విశ్వవిద్యాలయం పాఠ్య ప్రణాళిక, సిలబస్ లో చోటుచేసుకున్న మార్పులు, నూతన కోర్సులు పొందుపరచాలన్నారు. కార్యక్రమంలో వీసీ పీవీజీడీ ప్రసాదరెడ్డి, రెక్టార్ కె.సమత, రిజిస్ట్రార్ వి.కృష్ణమో హన్, ఐక్యూ ఏసీ సమన్వయకర్త కె.లలితభాస్కరి, నాక్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 21న ఎడ్సెట్

**ఆగస్టు 17 వరకు దరఖాస్తు గడువు**

**నోటిఫికేషన్ విడుదల**

ఏయూన్యూస్, జులై: రాష్ట్ర వ్యాప్తంగా బీఈడీ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వ హించే ఏపీ ఎడ్సెట్ నోటిఫికేషన్ విడుదల చేసినట్లు కన్వీనర్ ఆచార్య కె. విశ్వేశ్వరరావు తెలిపారు. అర్హత గల అభ్యర్థులు ఆగస్టు 17వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని సూచిం చారు. అపరాధ రుసుముతో ఆగస్టు 31వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరిస్తామని తెలిపారు. సెప్టెంబర్ 21, ఉదయం 11 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పరీక్ష నిర్వహిస్తామని పేర్కొన్నారు. పూర్తి వివ రాలను వెబ్సైట్ నుంచి పొందొచ్చని సూచించారు.

# గిరిజన ప్రాంతంలో పీజీ కేంద్రం ఏర్పాటు చేయండి

**వీసీ ప్రసాదరెడ్డికి వినతిపత్రం అందజేసిన మాజీ మంత్రి బాలరాజు**

**ఏయూన్యూస్, జులై :** గిరిజన ప్రాంత విద్యార్థులకు ఉపయుక్తంగా ఆదివాసీ ప్రాంతంలో ఏయూ కేంద్రాన్ని ఏర్పాటుచేయాలని మాజీ మంత్రి పి. బాలరాజు కోరారు. మంగళవారం ఏయూ వీసీ ఆచార్య పివిజిడి ప్రసాదరెడ్డిని కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు. డిగ్రీ కోర్సులకు అదనపు సెక్షన్లు మంజూరు చేయాలని కోరారు. ఆదిమ గిరిజన జాతుల యువత ఉన్నత విద్యను పొందే విధంగా అవసరమైన ఏర్పాట్లు చేయాలని వీసీ ని కోరారు. దీనిపై వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి సానుకూలంగా స్పందించారు.





# నిర్మాణ పనులు వేగవంతం చేయాలి



ఏయూన్యూస్, జులై : ఆంధ్ర విశ్వవిద్యాలయం ఇంజినీ రింగ్ కళాశాలలో జరుగుతున్న పనుల ప్రగతిని వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి శనివారం పరిశీలించారు. ఏయూ ఇంక్యుబేషన్ సెంటర్ అదనపు అంత స్తు నిర్మాణం, కంప్యూటర్ సెంటర్ అదనపు భవ నం నిర్మాణ పనులు జరుగుతున్న తీరుపై ఆరా తీశారు. వీసీ వెంట హెచ్పీసీఎల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వి. రతన్ రాజ్ ఉన్నారు. ఏయూలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, నూతనంగా నిర్మిస్తున్న లేబొరేటరీ స వీసీ ఆయన కు వివ ముదాయం తదితర వివరాలను వీసీ ఆయనకు వివరించారు. కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య కె. సమత, రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్ పాల్గొన్నారు.

# 'జాతీయ సోషల్ వర్క్ కౌన్సిల్ కు చట్ట భద్రత కల్పించాలి'



**ఏయూన్యూస్, జులై:** జాతీయ సోషల్ వర్క్ కౌన్సిల్కు చట్ట భద్రత కల్పించాలని పలువురు. వక్తలు పిలుపునిచ్చారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం సోషల్ వర్క్ విభాగం ఆధ్వర్యంలో మంగళవారం 'రీ ఇమేజనింగ్ సోషల్ వర్క్ ప్రొఫెషన్ ఇన్ ఇండియా–రోల్ ఆఫ్ నేషనల్ కౌన్సిల్ ఫర్ సోషల్ వర్క్ ఎడ్యుకేషన్' అనే అంశంపై వెబినార్ జరిగింది. దీనిని ఏయూ సోషల్ వర్క్ విభాగం హెడ్ డాక్టర్ ఎస్.హరనాథ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఢిల్లీ యూనివర్సిటీ సోషల్ వర్క్ ప్రొఫెసర్ సంజయ్భట్, బెంగళూరు వర్సిటీ ప్రొఫెసర్ ఎన్ఎస్ గాంధీదాస్, విశాంతి ప్రొఫెసర్ దేవీప్రసాద్, డాక్టర్ వర్గీస్లు మాట్లాడుతూ జాతీయ సోషల్ వర్క్ కౌన్సిల్కు ఒక సారి చట్ట భద్రత జరిగితే నూతన విద్యా విధానం పొందుపరిచిన అనేక విద్యా అంశాలలో ప్రజలకు ఉపయోగపడే అనేక చట్ట భద్రత సంస్థల్లో సోషల్ వర్క్ విద్యనభ్యసించిన వారికి ప్రభుత్వపరంగా ఉద్యోగావకాశాలు లభిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు సోషల్ వర్క్ విభాగాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.


# పరీక్ష కేంద్రాలను పరిశీలించిన రిజిస్ట్రార్

**ఏయూన్యూస్, జులై :** ఆంధ్రవిశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళాశాలలో జరుగుతున్న సెమిస్టర్ పరీక్షల కేంద్రాలను రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్ శనివారం ఉదయం పరిశీలించారు. పరీక్షలు జరుగుతున్న విధానం గమనించారు. ప్రశాంత వాతావరణంలో పరీక్షలు నిర్వహించడం పట్ల విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. నిబంధనకు అనుగుణంగా పరీక్షలు నిర్వహించాలని ఆయా విభాగాల అధికారులకు సూచించారు. పరీక్ష రాస్తున్న విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు అన్ని కల్పించాలన్నారు. ప్రశాంత వాతావరణంలో విద్యార్థులు పరీక్ష రాసే విధంగా తగు చర్యలు అవసరం అన్నారు.



# ప్రశాంతంగా సెమిస్టర్ పరీక్షలు

ఏయూన్యూస్, జులై : ఆంధ్ర విశ్వవిద్యాలయం ఆర్ట్స్, కామర్స్ కళాశాల పరిధిలో జరుగుతున్న నాలుగో సెమిస్టర్ పరీక్ష కేంద్రాలను ప్రిన్సిపాల్ ఆచార్య పి.రాజేంద్ర కర్మార్కర్ సోమవారం సం దర్శించారు. సోషల్ సైన్సెస్ భవనంలోని పలు పరీక్ష కేంద్రాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రశాంత వాతావరణంలో పరీక్షలు నిర్వ హించడంపై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు.



# పరీక్ష కేంద్రాల పరిశీలన

**ఏయూ న్యూస్ జులై :** ఆంధ్రవిశ్వవిద్యాలయంలో పీజీ సెమిస్టర్ పరీక్ష కేంద్రాలను రెక్టార్ ఆచార్య కె. సమత పరిశీలించారు. గురువారం సైన్స్ కళాశాల పరిధిలో రసాయన శాస్త్ర విభాగంలో జరుగుతున్న పరీక్ష కేంద్రాలను ఆమె తనిఖీ చేశారు. పరీక్షలు జరుగుతున్న విధానం ప్రత్యక్షంగా పరిశీలించారు. ప్రశాంత వాతావరణంలో పరీక్షలు నిర్వహించడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు.

# మహిళా ఇంజనీరింగ్ కళాశాలకు ఏఐసిటిఈ గుర్తింపు

## అభినందించిన వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి



**ఏయూన్యూస్, జూలై:** ఆంధ్రవిశ్వవిద్యాలయం మహిళా ఇంజనీరింగ్ కళాశాలకు ఏఐసిటిఈ గుర్తింపు లభించింది. దీనికి సంబంధించిన అధికారిక ఉత్తర్వులు సోమవారం ఏయూకు చేరినట్లు వీసీ ఆచార్య. పి.వి.జి.డి ప్రసాద్ రెడ్డి తెలిపారు. సోమవారం ఉత్తర్వుల ప్రతులను మహిళా ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్కు తన కార్యాలయంలో అందజేసి, అభినందించారు. అనంతరం వీసీ మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి వై.ఎస్ రాజశేఖర రెడ్డి హయాంలో విశ్వవిద్యాలయం మహిళా ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు చేయాలని ప్రతిపాదన చేసామని, దానికి ఆయన పెద్దమనసుతో అనుమతి మంజూరు చేసారని గుర్తుచేసుకున్నారు. నేడు దాదాపు దశాబ్ద కాలం తరువాత ఏఐసీటీఇ గుర్తింపును పొందడం ఆనందాన్ని ఇచ్చిందన్నారు. ఈ సందర్భంగా మహిళా ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్, ఆచార్యులను వీసీ అభినందించారు. బోధన, ఉపాధి కల్పనలో మహిళా ఇంజనీరిగ్ కళాశాల మెరుగైన ప్రగతిని సాధిస్తోందన్నారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్, మహిళా కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఎస్.కె భట్టి, పూర్వ ప్రిన్సిపాల్ ఆచార్య ప్రమీల దేవి, ఆచార్యులు తదితరులు పాల్గొన్నారు.




# ఏయూకి ఐఐసీ గుర్తింపు

ఏయూన్యూస్, జులై : ఆంధ్ర విశ్వవిద్యాలయాన్ని భారత ప్రభుత్వ విద్యా మంత్రిత్వశాఖ ఇనిస్టి కౌన్సిల్(ఐఐసి) గా గుర్తింపును అందిం చింది. దీనికి సంబంధించిన సర్టిఫికె ట్ను ఏయూకు పంపించింది. మంగ ళవారం ఏయూ వీసీ ఆచార్య పి.వి. జి.డి.ప్రసాదరెడ్డి సమక్షంలో రిజి స్ట్రార్ ఆచార్య డాక్టర్ హనుమంతు పురుషోత్తం, వి. కృష్ణమోహన్ గుర్తింపు పత్రాన్ని వీసీ ప్రసాదరెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య నుంచి ఐ.పి.ఆర్. చెయిర్ ప్రొఫెసర్ వి.కృష్ణమోహన్ నుంచి స్వీకరిస్తున్న హనుమంతు పురుషోత్తం సర్టిఫికెట్ను స్వీకరించారు. నూతన ఆలోచనలతో పనిచేసే యువతను, ఆవిష్కరణలను ప్రోత్స హించే దిశగా విద్యాసంస్థలు చేస్తున్న కృషికిగాను ఈ గుర్తింపు లభిస్తుందన్నారు.




# మోజెస్కు ఏయూ డాక్టరేట్

**ఏయూన్యూస్, జులై :** ఆంధ్ర విశ్వ విద్యాలయం తత్వశాస్త్ర విభాగ పరిశోధక విద్యార్థి జి.మోజెస్కు వర్సిటీ డాక్టరేట్ లభించింది. ఆచార్య బుంగ రవి పర్యవేక్షణలో దళిత్ మోజెస్ క్రిస్టియన్స్ ఆఫ్ వరంగల్ డిస్ట్రిక్ట్ ఇన్ తెలం గాణ– ఏ స్టడీ ఇన్ కంటిన్యూటీ అండ్ చేంజ్ అంశంపై జరిపిన పరిశోధనకు డాక్టరేట్ లభిం చింది. ఈ సందర్భంగా మోజెస్ ను విభాగ ఆచార్యులు, పరిశోధకులు అభినందించారు.

# ఏయూ ఎస్.ఐ.బి-2021' నోటిఫికేషన్ విడుదల

ఏయూ న్యూస్, జూలై: ఆంధ్ర విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ ఇంటర్నేషనల్ ఎ బిజినెస్–2021 (ఏయూ ఎస్.ఐ.బి–2021)కు శనివారం నోటిఫికేషన్ విడుదలైంది. ఐదేళ్ల సమీకృత కోర్సుగా దీనిని నిర్వహిస్తున్నారు. 31వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలి. ఆగస్టు 5, 6వ తేదీల్లో బృందచర్చ, మౌఖిక పరీక్షలు నిర్వహిస్తారు. ఆగస్టు 7న సీట్లు కేటాయి స్తారు. వివరాలకు %షషష.ఖబసశీుఖ.అఅ% వెబ్సైట్ చూడాలని సంచాలకులు ఆచార్య నాయుడు తెలిపారు.

# నలుగురికి గౌరవ ఆచార్యులు ఉత్తర్వులు

**ఏయూన్యూస్, జూలై :** ఆంధ్రవిశ్వవిద్యాలయంలో పనిచేసి పదవీ విరమణ చేసిన నలుగురు ఆచార్యులకు గౌరవ ఆచార్యులుగా వర్సిటీ గుర్తిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. గురువారం ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద్ రెడ్డి సమక్షంలో రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్ నుంచి కామర్స్ మేనేజ్మెంట్ విభాగ విశ్రాంత ఆచార్యులు జి.సత్యనారాయణ, ఎం. మధుసూధన రావు, జి. సుదర్శన రావులు, మేథమేటిక్స్ విభాగం నుంచి ఆచార్య కె.కె. ఎం శర్మలను హానరరీ ప్రొఫెసర్లుగా గుర్తిస్తూ ఉత్తర్వులను అందించారు. విభాగంలో చురుకైన భూమిక పోషిస్తూ, బోధన జరపాలని వీసీ సూచించారు. పూర్తిస్థాయిలో విద్యార్థులకు జ్ఞానాన్ని అందించడం లక్ష్యంగా పనిచేయాలన్నారు.



# ఆగష్టు 18 నుంచి డిగ్రీ సెమిస్టర్ పరీక్షలు

**– వీసీ ఆచార్య ప్రసాద రెడ్డి వెల్లడి**
**– ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష**

**ఏయూన్యూస్, జూలై :** ఆంధ్రవిశ్వవిద్యాలయ అనుబంధ కళాశాలల్లో డిగ్రీ సెమిస్టర్ పరీక్షలను ఆగష్టు 18వ తేదీ నుంచినిర్వహించాలని వర్సిటీ అధికారులు నిర్ణయించారు. గురువారం ఉదయం ఏయూ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి వర్సిటీ అనుబంధంగా ఉన్న ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలల ప్రిన్సిపాల్స్ ఏయూ అకడమిక్ సెనేట్ మందిరంలో సమావేశమయ్యారు. పరీక్షల నిర్వహణపై ప్రిన్సిపాల్ ఆలోచనలను స్వీకరించారు. వారి అభ్యర్ధన మేరకు ఆగష్టు 5 నుంచి జరగాల్సిన మెదటి సెమిస్టర్ పరీక్షలను ఆగష్టు 18వ తేదీ నుంచి నిర్వహించాలని నిర్ణయించారు. అదే విధంగా రెండవ, నాల్గవ సెమిస్టర్ పరీక్షలను సెప్టెంబరు 2వ తేదీ నుంచి నిర్వహిస్తారు.

### సెప్టెంబరు 1 నుంచి తరగతులు:

డిగ్రీ ప్రధమ సెమిస్టర్ పరీక్షలు ఆగష్టు 18న ప్రారంభమై నెలాఖరుకు ముగుస్తాయి. సెప్టెంబరు 1వ తేదీనుంచి రెండో సెమిస్టర్ తరగతులు ప్రారంభించాలని వీసీ ఆచార్య ప్రసాద రెడ్డి ఆదేశించారు. అదే విధంగా ప్రస్తుతం జరుగుతున్న ఆన్లైన్ తరగతుల నిర్వహణ వివరాలు అడిగి తెలుసుకున్నారు. సిలబస్ పూర్తయిందని, ప్రస్తుతం రివిజన్ సైతం జరుపుతున్నామని ప్రిన్సిపాల్స్ వివరించారు.

### పదిరోజుల్లో ఫలితాలు :

పరీక్షలు ముగిసిన తరువాత కేవలం 10 రోజుల్లో ఫలితాలు విడుదల చేయడానికి అధికారులు సమాయత్తమవుతున్నారు. దీనికి అనుగుణంగా ఇప్పటికే ప్రణాళిక సిద్ధం చేసుకున్నారు. విద్యార్థులకు సత్వర ఫలితాలు అందించే దిశగా యుద్ధ ప్రాతిపదికన పనిచేస్తున్నట్లు వీసీ ప్రసాద రెడ్డి ప్రిన్సిపాల్స్కు వివరించారు. సమావేశంలో రెక్టార్ ఆచార్య కె. సమత, రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్, యూజీ పరీక్షల డీన్ ఆచార్య డి.వి.ఆర్ మూర్తి తదితరులు పాల్గొన్నారు.



# నూతన విద్య విధానంలో నైపుణ్యాభివృద్ధికి ప్రాధాన్యం

ఏయున్యూస్, జులై :
నూతన విద్యా విధానంలో నైపుణ్యాభివృద్ధికి అధిక ప్రాధాన్యత కల్పించామని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. నూతన విద్యా విధానం ప్రవేశపెట్టి ఏడాది కాలం పూర్తవుతున్న సందర్భంగా ఆయన వర్చువల్ విధానంలో విద్యాసంస్థలనుద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి వర్చువల్ విధానంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య కె.సమత, రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్, ప్రిన్సిపాల్స్ ఆచార్య కె.శ్రీనివాస రావు, ఆర్. శివ ప్రసాద్, డీన్లు ఆచార్య కె. రమాసుధ, డి. లలిత భాస్కరి, డి.ఆర్ ఆర్.శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు.



# ఏయూకు ఎస్ఏ ఎల్వీజీ భారీ విరాళం

**రూ.2.5 కోట్లతో మహిళా ఇంజనీరింగ్ కాలేజీ హాస్టల్ భవన నిర్మాణం**
**వీసీ ప్రసాదరెడ్డి ప్రత్యేక చొరవ**



**ఏయూన్యూస్, జులై :** ఆంధ్ర విశ్వవిద్యాలయానికి సౌత్ ఏషియా ఎల్వీజీ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్ భారీ విరాళం అందిం చింది. రూ.2.5 కోట్లతో మహిళా ఇంజనీరింగ్ కళాశాలకు నూతన హాస్టల్ భవన సము దాయాన్ని ఏడు నెలల్లో నిర్మించి ఇవ్వనుంది. ఈ పనులను సోమవారం ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి.ప్రసాదరెడ్డి, ఎస్ఏ ఎల్వీజీ సంస్థ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్, సీఈవో ఎస్.ఎ. కృష్ణన్లు భూమిపూజ చేసి ప్రారంభించారు. వీసీ ప్రత్యేక చొరవతో ఇంతటి భారీ విరాళం వర్సి టీకి సమకూరింది. ఈ సందర్భంగా ప్రసాద రెడ్డి మాట్లాడుతూ ఎస్ఏ ఎల్వీజీ సంస్థ సామాజిక బాధ్యతగా చారిత్రక ప్రాధాన్యం గల ఏయూను ప్రోత్సహించడంపై యాజమా న్యాన్ని అభినందించారు. తద్వారా మహిళా విద్యకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. వర్సిటీలో గణనీయంగా పెరిగిన విద్యార్థినుల సంఖ్యకు అనుగుణంగా మౌలిక వసతుల కల్ప నకు సహకారం అందించడం ముదావహమ న్నారు. పరిపాలనా రాజధానిగా రూపాంతరం చెందుతున్న విశాఖ విద్యల నగరంగా విరాజి ల్లుతోందన్నారు. కార్యక్రమంలో మహిళా ఇం జినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఎస్.కె. భట్టి, రిజిస్ట్రార్ ఆచార్య వి. కృష్ణమోహన్, ఇంజి నీరింగ్ విభాగం డీన్ వజీర్ మహ్మద్, చీఫ్ ఇం జినీర్ శంకరరావు, విభాగాధిపతులు, ఎస్ఏ ఎల్వీసీ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.



Chief Patron Prof. P.V.G.D. Prasada Reddy, Chief Editor Prof K.Samatha,Publisher Prof V. Krishna Mohan, Chief Advisor Prof James Stephen, Technical Adviser D.Sivakumar Reddy, Editorial Team Dr. Challa Rama Krishna, Prof. D.Lalitha Bhaskari, Dr. T.Vijaya Lakshmi, Mr. V.V.S.V Narasimham, Dr. Ch. Satyanarayana, Andhra University South Campus, Visakhapatnam, Andhra Pradesh, India, Pin: 530 003, Phone : 0891-284422